REGD. NO. A. 40    ఒక ప్రతి 12 నయాపైసలు    20-12-57 శుక్రవారం

# జమీన్‌రైతు

సంపుటి 29 : మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 51

# రాజుగారికి అఖిలభారత కాంగ్రెస్‌కార్యదర్శిత్వంలేదు- ఖాయమైంది రాష్ట్రఅధ్యక్షతే!

**** ఆంధ్రి భావతరంగాలు ****

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక 27 తేది జరుగబోతున్నది. పోటీ ప్రసక్తి లేదు కాబట్టి, హడావిడి ఏమీ కనుపించడంలేదు.

ఈదఫాకూడా అధ్యక్షుడుగా శ్రీ అల్లూరు సత్యనారాయణరాజుగారే ఎన్నిక కాగలర నేది సర్వత్రా వినిపిస్తున్నది. ఆ వర్గంలో ఆ పదవిని కోరేవారుగాని, ఒకవేళ కోరినా యిచ్చేవారుగాని లేరుగదా!

శ్రీ రాజుగారు అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిగా పోగలరని, అప్పుడు మంత్రి సంజీవయ్యగారుగాని, మరొకరుగాని ఆ పదవికి ఎన్నుకోబడగలరని వదంతులు వ్యాపించి వుండినవి. రాజుగారు రాష్ట్ర రీత నాయకత్వ స్థాయికివచ్చారని, వారు ఆలిండియా లెవల్లో వున్నత పదవిని పొందగలరని సంజీవరెడ్డిగారి వంటి వ్యక్తి చెప్పగా, యదార్థమేనను కున్నాము.

కాని రాజకీయవర్గాలలో విచారించగా, రాజుగారికి కాంగ్రెస్ కార్యదర్శిత్వం యివ్వ మని కోరింది యదార్థమేగాని, దానికి అగ్ర నాయకులు సమ్మతిచూపలేదని, ఆంధ్రలో రాజుగారు వర్గ దృక్పథంతో వ్యవహరించ డమే అగ్రనాయకుల యీ విముఖతకు కారణ మని; కాని హిందీ వచ్చుకాబట్టి రాజుగారిని అఖిలభారత కాంగ్రెస్ రైతుసంఘం శాఖను నిర్వహించమని కోరారని; రైతు సంఘం బాధ్యతలు స్వీకరించమని కోరడమంటే, ప్రత్యక్ష రాజకీయరంగంనుండి తెర వెనుకకు పంపడమేననే వుద్దేశ్యంతో, రాజుగారు దానిని నిరాకరించారని తెలుస్తున్నది. దీనితో కాంగ్రెస్ కార్యదర్శిత్వ ప్రసక్తి ముగిసినట్లే భావించవచ్చునేమో!

అందువల్ల రాజుగారికి రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షపదవే ఖాయమైపోయింది. ఇక పార్ల మెంటు సభ్యుడుగావున్న వ్యక్తి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుండకూడదనే నిబంధన ఒకటున్నది. అందువల్ల రాజుగారు వెంటనే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా యివ్వవలసి వుంటుంది. అయితే రేపు లెజి స్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నిక కాగలరట.

ఈ దఫాఅయినా కార్యవర్గ నిర్మాణంలో కేవలం ముఠాదృష్టితో వ్యవహరించవద్దని సంజీవరెడ్డి వర్గం వారిని కోరుతున్నాము. కార్యవర్గంలో, పార్లమెంటరీ కమిటీలో ఎదటి పక్షానికికూడా సరైన ప్రాతినిధ్య మిచ్చి, ఐక్యతకు దోహదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈదఫాకూడా పప్పులో కాలు వేస్తే, సంజీవరెడ్డివర్గంపట్ల ప్రజల్లో

—రెండవ 12 వ పేజీలో



భారత గ్రామీణ ప్రజా సంఘాల సమాఖ్య, భారత కిసాన్ సమ్మేళనం కార్యాలయ భవనానికి, యిటీవల ఢిల్లీలో శ్రీమతి భారతీదేవి రంగా గారు శంకుస్థాపనోత్సవం జరిపినప్పటి చిత్రం. ఇందులాల్ యాజ్ఞిక్, రామనుభాన్‌సింగు, గంగాదేవి, ఆచార్య రంగా, ప్రభృతి పార్లమెంటు సభ్యులను, రైతునాయకులను చిత్రంలో చూడవచ్చు.

# తెలుగువారందరికి అభిమాన సరస్వతీ నిలయంగా వర్ధిల్లుతున్న 'ఉస్మానియా'

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్వాధీనం చేసుకొని అందులో హిందీని బోధనా భాషగా ప్రవేశపెట్టాలన్న నిర్ణయాన్ని విర మించామని కేంద్ర ఉపవిద్యామంత్రి డా॥ శ్రీమాలి గతవారమే పార్లమెంటులో వెల్లడి చేసినా, అసలా వుద్దేశ్యాన్ని రెండు సంవత్స రాలక్రితమే భారతప్రభుత్వం వదులుకున్నది. అయినా ఇంతకుపూర్వం ఈ విషయమై ప్రశ్నించినప్పుడల్లా, "విశ్వవిద్యాలయాన్ని స్వాధీనం చేసుకునేటందుకు తీసుకోవలసిన చర్యలగురించి ఇంకా ఆలోచన జరుగుతూ ఉంది" అని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు చెబుతూ వచ్చారంటే, అసలు స్వాధీనం చేసుకోవాలన్న నిర్ణయం ఆదిలో - అంటే ఏడెనిమిది సంవత్సరాల క్రితం - ఎవరి ప్రోద్బలంచేత తీసుకోవడం జరిగిందో, వారిని అసంతృప్తి పరచడం భారత ప్రభుత్వానికి ఇంతవరకు ఇష్టంలేక పోయిందన్నమాట.

భారత విద్యాలయాల్లోకెల్లా, ఉస్మా నియా విశ్వవిద్యాలయానికో విశిష్ట చరిత్ర వుంది. భారతీయ భాషఅయిన ఉర్దూలో అత్యున్నత విద్యనుకూడా బోధించవచ్చునని ఇచట జరిగిన 25 సంవత్సరాలకృషి నిరూపిం చింది. భారతీయ భాషలు విశ్వవిద్యాలయ విద్యాబోధనకు తగవని స్వాతంత్ర్యంవచ్చిన పది సంవత్సరాల తరువాత ఈ నాటికీకూడా మన "విద్యావేత్తలు", విద్యామంత్రులు భావి స్తున్నారు కాని, దీక్ష, పట్టుదల ఉంటే మన భాషల్లో లోపం అంత అధిగమించరాని యిబ్బందికాదని నిజాంప్రభుత్వం విద్యాశాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా తెల్లం చేశాయి. అయితే వారు కొనసాగించిన ప్రయోగం, స్థానిక ప్రజల్లో అత్యధిక సంఖ్యా కులకు, (నూటికి 87 మందికి) వారి సభ్యతా సంస్కృతులకు సంబంధంలేని భాషలో జర గడం వలననూ, అఖిలభారతంలో ఆంగ్లమే రాజభాషగా వుండడంవల్లనూ, తగినంతగా

## హైదరాబాదు లేఖ

*** మా విలేకరి ***

గాలించలేకపోయింది. పైగా కేవలం ఉర్దూ పైనే కేంద్రీకరించి, తెలుగు, మరాఠీ, కన్నడ భాషలకు ఎలాంటి ప్రోత్సాహం యివ్వనం దున, సంస్థాన రాజకీయ వ్యవస్థలో మార్పు వచ్చినవెంటనే విశ్వవిద్యాలయంలో కూడా అదివరకు ఎంతో శ్రమ, కృషి, వ్యయాల ఫలి తంగా ఏర్పడిన వ్యవస్థను మార్చవలసివచ్చింది. ఈ మార్పులవల్ల అతిసుందరమైన భవనాల్లో నిలిచిన్నట్లే ఈ విద్యాక్షేత్రంలో రెండుమూడు దశాబ్దాలుగా కూడుకట్టుకొని మంకితంగా వుంటున్న స్వప్రయోజనాలన్ని కూలిపోయే దశ ఏర్పడింది. ఈ విపత్తునుండి తప్పుకునే టందుకు వీరు ప్రస్తుతం పాకిస్తాన్ సమితిలో మన ప్రతినిధిగా వున్న నవాబ్ అలీయావర్ జంగ్ ద్వారా చేసిన కుట్రఫలితమే ఉస్మా నియాను కేంద్రానికి వశం చేయ సంకల్పిం చడం. అలీయావర్‌జంగ్ అప్పట్లో ఉస్మాని యాకు ఉపాధ్యక్షుడుగా యుండేవారు. ఆయన ఆ పదవిని నిర్వహిస్తూ చేసినందుకు,

భారత ప్రభుత్వంచేత ఉస్మానియాను కేంద్ర విశ్వవిద్యాలయంగామార్చి అందులో హిందీని బోధనాభాషగా చేయాలన్న తీర్మానం చేయించడంలో సఫలీకృతులైనారు. ఇలా చేస్తే హిందీ పేరుతో ఇప్పటి పార్సీ అరబీ భూయిష్ట ఉర్దూనే చిరస్థాయి చేయవచ్చునని వీరితలంపు. హైదరాబాదు, దేశం మధ్యంలోనే ఉండడంకాక, దక్షిణాదిలో హిందీవ్యాప్తికి ఇక్కడ ఒక ఉన్నత విద్యాలయం వుండడం దోహదకరంగా వుంటుందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడింది. ఇందుకు అప్పటి హైదరాబాదు ప్రభుత్వం, శ్రీ ఎం. కె. వెల్లోడి ఆధ్వర్యాన తన సమ్మతిని తెలియజేసిందికూడా. భారత ప్రభుత్వ తీర్మా నానికి కార్యరూపం ఇచ్చేటందుకు మొదట ఆచార్య నరేంద్రదేవ అధ్యక్షతన ఒక సంఘం నియమించబడింది. ఆయన అస్తమయం తరు వాత ప్రస్తుత బీహార్ గవర్నరుగా వున్న డాక్టర్ జకీర్ హుసేన్ ఈ సంఘాధ్యక్షత వహించారు. అప్పటికే హైదరాబాదులో ప్రజాభిప్రాయం, విశ్వవిద్యాలయాన్ని కేంద్రం హస్తగతం చేసుకునేటందుకు విరుద్ధంగా తీవ్రరూపం దాల్చినందున, బూర్గుల హైదరాబాదు మంత్రివర్గంవారు పూర్వ నిర్ణయాన్ని మార్పు చేసి, కేంద్రం మరొక హిందీ విశ్వవిద్యాల యాన్ని హైదరాబాదులో స్థాపించమని, అందుకు అవసరమైన స్థలం మొదలైన సౌక ర్యాలను చేస్తామని కేంద్రానికి తెలియ జేశారు. విశాలమైన ఉస్మానియా భవనాలు

—రెండవ 12 వ పేజీలో

# నెల్లూరు వర్తమానములు

విమర్శకుడు

## వ్యవసాయమంత్రి కార్యక్రమం

## కావలి - కనుపూరు కాల్వలు ఆర్. యల్. రెడ్డి కృషి

## పెద్దాసుపత్రి

## కర్మార్కర్ రాక

## లారీ ప్రమాదము

## క్షయాసుపత్రి అభివృద్ధి

## జిల్లాపంచాయితీల మహాసభ

## సుందరభవనంగా రమణవిలాస్ కొన్నది

## యానాది బాలికల హాస్టలు

## సర్కిల్ జి. కె. నాయుడు

## వరదబాధితుల నిధి "జమీన్‌రైతు"

| | | |
|---|---|---|
| గతవారంవరకు నిలువ | రు. | 789-62 |
| శ్రీ యం. రామమూర్తి కొండవలూరు | ,, | 10-00 |
| శ్రీ ... ఎలిమెంటరీ స్కూలు | ,, | 5-00 |
| విట్లగుంట హైస్కూలు | ,, | 28-78 |
| శ్రీమతి వెంకటరత్నమ్మగారు ... | ,, | 25-00 |
| మొత్తము | రు. | 858-40 |

## కలరా

## బజారు ధరలు

| | | |
|---|---|---|
| ... | పుట్టి 1.కి | 315.0.0 |
| క్రొత్త ... | ,, | 275.0.0 |
| క్రొత్త ... | ,, | 260.0.0 |
| పాత ... | ,, | 270.0.0 |
| రాగులు | ,, | 360.0.0 |
| జొన్నలు | ,, | 420.0.0 |
| బియ్యం | 160 శేర్ల కట్ట | 43.8.0 |

## నీటిమట్టం

| | | |
|---|---|---|
| నెల్లూరు ఆనకట్టక్రింద | 1. | 4 అ. |
| సంగం ఆనకట్టపైన | 1. | 0 ,, |
| నెల్లూరు చెరువు | 16. | 0 ,, |
| ... రిజర్వాయర్ | 16. | 7 ,, |
| ...పల్లి చెరువు | 8. | 3 ,, |

—కొరవ 8 వ పేజీలో

## పొట్టి శ్రీరాములు వర్ధంతి

## మంత్రి శ్రీ రంగారెడ్డి వెంకటాచలంలో సందర్శనం

## ప్రజాసోషలిస్టు తీర్మానాలు

## ఇనకపాళెం ఆసుపత్రి వార్డు ప్రారంభోత్సవం

## వి. ఆర్. కాలేజి సాంస్కృతికోత్సవాలు

## ఖుచ్చి విందు

## వరదబాధితుల సహాయ కార్యక్రమం

### రిలీఫ్‌కమిటీచే 61 గ్రామాలలో 2 వేల కుటుంబాలకు సహాయం

రామకృష్ణమిషనుచే 30 గ్రామాలలో 16 వందల కుటుంబాలకు

## రామకృష్ణమిషను సేవ

## కిసాను సమ్మేళనం మహాసభ

29-12-57 సా. 5 గంటలకు నెల్లూరు పురమందిరంలో ఆచార్య రంగా, డాక్టరు చెన్నారెడ్డి, ... ప్రభృతులు పాల్గొనెదరు.

## యంగ్ ఆర్టిస్టుల సహాయం

## కస్తూరిదేవి విద్యాలయం పంపకం

## హోటళ్ల సహాయం

## పాట్టెంపాడు యువజనసంఘ సహాయం

